Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
25-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 125

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# ఉగాదికి మంత్రివర్గ విస్తరణ..

## ఆరుగురు కొత్త మంత్రులు ఫైనల్..రాజగోపాల్ రెడ్డికి ఛాన్స్!

## మంత్రివర్గ విస్తరణలో బీసీలకు పెద్దపీట వేసే ఛాన్స్

ఆది శ్రీనివాస్, వాకిటి శ్రీహరి ముదిరాజులకు అవకాశం!

ఆదిలాబాద్ నుంచి ప్రేంసాగర్ రావు.. నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి!

హైకమాండ్ గతంలో ఇచ్చిన హామీ మేరకు రాజగోపాల్ రెడ్డికి బెర్త్!

మీనాక్షి నటరాజన్ కోటాలో రాములమ్మకు మంత్రిపదవి!

మల్ రెడ్డి రంగారెడ్డి కోసం ప్రయత్నిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి!

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

15 నెలలుగా పెండింగ్ లో ఉన్న తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైందని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను హైకమాండ్ హస్తినకు పిలిచింది. కేబినెట్ విస్తరణ కోసమే రేవంత్ టీమ్ ను ఢిల్లీకి పిలిచారనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటివరకు 39 సార్లు ఢిల్లీకి వెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి. అయిన వెళ్లిన ప్రతిసారి మంత్రివర్గ విస్తరణ ఖరారవుతుందనే వార్తలు వచ్చాయి. కాని జరగలేదు. అయితే ఈసారి మాత్రం పక్కా అంటున్నారు. ఉగాది మంత్రివర్గ విస్తరణ ఖాయమని చెబుతున్నారు.తెలంగాణ కేబినెట్ లో 17 మంది మంత్రులు ఉండొచ్చు.

- మిగతా 2వ పేజీలో









## వడగళ్లతో ఉత్తర తెలంగాణ అతలాకుతలం

పలు జిల్లాల్లో దెబ్బతిన్న మక్క,మామిడి పంటలు

ఆందోళనలో పంటనష్టపోయిన రైతులు

మిగతా 2లో



## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు

త్వరలోనే భూముల విలువ పెంపు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే

మిగతా 2లో



## బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

తప్పించుకునే క్రమంలో రైలునుంచి దూకిన యువతి

మిగతా 2లో

## ఏప్రిల్ 23న హైదరాబాద్ 'స్థానిక' ఎమ్మెల్సీ ఎన్నిక

మార్చి 28న నోటిఫికేషన్..

నామినేషన్లకు గడువు ఏప్రిల్ 4

ఏప్రిల్ 25న ఫలితాలు

## ఉగాదిలోపు రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు!

పాత కాపుకేనా లేక కొత్తగా చేరిన వారికి అవకాశం ఇస్తారా?

బీసీ నేతను నియమిస్తారా... ఓసీకి దక్కుతుందా?

ముందు వరుసలో ఈటల పేరు, పరిశీలనలో ఎంపీలు డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు కూడా..

అనూహ్యంగా తెరపైకి కేంద్రమంత్రి బండి సంజయ్...

అయితే తాను పోటీలో లేనని వివరణ...

సంజయ్‌కు దక్కినా దక్కొచ్చని పార్టీలో ఊహాగానాలు




హైదరాబాద్: రాష్ట్ర బీజేపీకి ఉగాదిలోపు కొత్త అధ్యక్షుడు వస్తారనే ప్రచారం పార్టీవర్గాల్లో ఊపందుకుంది. దీనికి సంబంధించి ఒకటి, రెండురోజుల్లోనే పూర్తి స్పష్టత వస్తుందని ముఖ్యనేతలు చెబుతున్నారు. తాజాగా కేరళ పార్టీ అధ్యక్షుడిగా రాజీవ్‌చంద్రశేఖర్‌ను నియమించడంతో ఈ ఊహాగానాలకు బలం చేకూరుతోంది.

మిగతా 2లో

## రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు

వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు

అడవుల్లో మంటలు వ్యాపించకుండా అప్రమత్తం

అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరోవైపు, వేసవిలో తరచూ అడవుల్లో మంటలు వ్యాపించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో.. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలన్నారు.. డ్రోన్లతో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

మిగతా 2లో



## అసెంబ్లీకి జగదీశ్‌రెడ్డి


స్పీకర్‌కు లేఖను అందజేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

తన సస్పెన్షన్‌పై బులెటిన్ ఇవ్వాలని స్పీకర్‌కు వినతిపత్రం

కోర్టుకు పోతాననే భయంతోనే బులెటిన్ ఇవ్వడం లేదన్న ఎమ్మెల్యే

సాక్షి, హైదరాబాద్: బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనకుండా తనపై విధించిన సస్పెన్షన్‌కు సంబంధించిన అధికారిక బులెటిన్ ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డి స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో



# వడగళ్లతో ఉత్తర తెలంగాణ అతలాకుతలం

(మొదటి పేజీ తరువాయి)

**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** వడగళ్లతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పలుచోట్ల వరి, మక్క పంటలు దెబ్బతినగా చేతికొచ్చిన మామిడి పంటలు దెబ్బ తిన్నాయి. అధికారుల ప్రాథమిక అంచనాల మేరకు 13 జిల్లాల్లో 11వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు. మరో రెండు మూడు రోజుల పాటు పంట నష్టం సర్వే పనులు కొనసాగించనున్నారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై గ్రామాల వారీగా సమగ్రంగా సర్వే చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఇప్పటికే ఆదేశించారు. రైతుకు నష్టం జరిగిన నివేదికలో సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఈ జిల్లాలో 519 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. నిజామాబాద్ జిల్లాలో బోధన్, రూరల్ నియోజకవర్గాల్లో వడగండ్లు, ఈదురుగాలులతో పంటలకు నష్టం జరిగింది. బలమైన గాలులకు ధాన్యం గింజలు నేలరాలాయి. నిన్నమొన్నటి వరకూ సాగునీటి కష్టాలను తట్టుకుని పంటలను కాపాడుకున్న రైతుల ఆశలపై ఆకాల వర్షం దెబ్బతీసింది. అకాల వర్షం ఊహించని రీతిలో దెబ్బ కొట్టింది. బోధన్, కోటగిరి, పోతంగల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో పంట నష్టం సంభవించింది. కామారెడ్డి జిల్లాలో 25 ఎకరాల్లో మక్క దెబ్బతిన్నట్లు గుర్తించారు. గాంధారి మండలం రాంలక్ష్మన్పల్లి, మాత్సంగెం, భిక్కనూరు మండలం అంతంపల్లి, రామేశ్వరపల్లి శివారు, సదాశివనగర్ మండలం, అడ్లూర్ ఎల్లారెడ్డి శివార్లలో మక్క పంట నెలకొరిగింది. దోమకొండ, భిక్కనూరు, కామారెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాల్లో కొద్ది పాటి వర్షం పడగా, రాజంపేటలో వడగండ్లు పడ్డాయి. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 350 ఎకరాల్లో పంటనష్టంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో 598 ఎకరాల్లో జరిగిన నష్టం వల్ల 279 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు 336 ఎకరాల్లో జరిగిన పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ నష్టం వాటిల్లినట్లు- అధికారులు తెలిపారు. జిల్లాలో దాదాపు 135 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, 78 ఎకరాల్లో జొన్న, 28.2 ఎకరాల్లో మామిడి, 18 ఎకరాల మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో జరిగిన పంటనష్టం వివరాలపై అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు.

# అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.


# బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎంఎంటిఎస్ రైలులో ఓ యువతిపై కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె రైలులో నుంచి బయటకు దూకడంతో తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి(23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి సెల్‌ఫోన్ పని చేయకపోవడంతో మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ మరమ్మతు చేసుకొని సికింద్రాబాద్‌లో ఎంఎంటిఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది.మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. బోగీలో ఉన్న ఇద్దరు మహిళలు అల్వాల్ దిగిపోవడంతో యువతి ఒంటరిగా ఉంది. ఇదు అదునుగా భావించిన ఓ యువకుడు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అతడి నుంచి తప్పించుకొనేందుకు ఆమె రైలు నుంచి కిందకు దూకింది. కొంపల్లి శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆమె త్రీవంగా గాయపడడం గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉగాదికి మంత్రివర్గ విస్తరణ..

(మొదటి పేజీ తరువాయి)



ప్రస్తుతం 11 మంది మంత్రులే ఉన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఆరు బెర్తలను భర్తీ చేయాలని చాలా కాలంగా సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నారు. వాయిదా వేస్తూ వస్తున్న హైకమాండ్ ఉగాదికి భర్తీ చేయాలని నిర్ణయించిందని తెలుస్తోంది. ప్రస్తుత మంత్రివర్గంలో చోటు దక్కని సామాజికవర్గాల నేతలకు పదవులు కట్టాబెట్టాలని పార్టీ పెద్దలు నిర్ణయించినట్టు సమాచారం. ఉమ్మడి జిల్లాల పరిధిలో అవకాశం దక్కని జిల్లాలకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరు లేరు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పోటీ పడుతున్నారు. ప్రేమ సాగర్ రావు కోసం భట్టి విక్రమార్క , శ్రీధర్ బాబు పట్టుబడుతుండగా.. రేవంత్ కోటాలో వివేక్ ఉన్నారు. కేవీపీ ఆశిస్సులు ఉన్న ప్రేమ్ సాగర్ రావుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

ఇక నిజామాబాద్ జిల్లా కోటాలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి లైన్ క్లియర్ అయినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డికి సుదర్శన్ రెడ్డి అత్యంత సన్నిహితుడు. నిజామాబాద్ జిల్లాకే చెందిన షబ్బీర్ అలీ కూడా ప్రయత్నాలు చేస్తున్నా.. ఆయనకు ఎమ్మెల్సీ రాకపోవడంతో కేబినెట్ రేసు నుంచి ఆయన అవుట్ అయ్యారు.ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో చోటు లేదు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిల్లో ఎవరో ఒక్కరికి మంత్రి పదవి ఖాయమని అంటున్నారు.అయితే నల్గొండ జిల్లా కోటాను బట్టి వీళ్లలో ఒకరికి అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఇక హైదరాబాద్ జిల్లా కోటా, మైనారిటీ కోటాలో ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు కేబినెట్ బెర్త్ కన్‌ఫర్మ్ అయ్యిందంటున్నారు.నల్గొండ జిల్లా నుంచి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి, దేవరకొండ నుంచి బాలు నాయక్ పోటీ పడుతున్నారు. వీరిలో ఓసీ కోటాలో రాజ్‌గోపాల్ రెడ్డికి పదవి ఖాయమని తెలుస్తోంది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉన్నా.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో హైకమాండ్ ఇచ్చిన హామీ మేరకు రాజగోపాల్ రెడ్డికి మంత్రిపదవి ఖాయమని తెలుస్తోంది. రాజగోపాల్ రెడ్డిని కేబినెట్ లోకి తీసుకుంటే.. బాలు నాయక్‌కు ఏ పదవి ఇస్తారనేది చూడాల్సి ఉంది.

బీసీ కోటాలో ఇద్దరు నేతలకు మంత్రి పదవి వరించే చాన్స్ ఉందని అంటున్నారు. వీరిలో ఎమ్మెల్సీ విజయశాంతి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఎవరూ ఊహించని విధంగా నేరుగా ఢిల్లీకి వెళ్లి ఎమ్మెల్సీ తెచ్చుకున్నారు విజయశాంతి. రాష్ట్ర కొత్త ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆమెకు క్లోజ్ ఫ్రెండ్. మీనాక్షి కోటాలోనే రాములమ్మకు ఎమ్మెల్సీ దక్కింది. మంత్రిపదవి కూడా రావొచ్చనే చర్చ సాగుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి విజయశాంతి కాంగ్రెస్ లో చేరిన సమయంలోనే ఆమెకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిపదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు హామీ ఇచ్చారని అంటున్నారు. రాములమ్మకు హోంమంత్రి పగ్గాలు అప్పగిస్తారనే టాక్ కూడా వస్తోంది. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మున్నూరుకాపుల కోటాలో మంత్రిపదవి ఖాయమని చెబుతున్నారు. గతంలో మున్నూరు కాపు లేకుండా ఎప్పుడు మంత్రివర్గం లేదని.. ఖచ్చితంగా ఉండాల్సిందేనని ఆ సంఘన నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయంటున్నారు. దీంతో ఆది శ్రీనివాస్ కు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు కేబినెట్ బెర్త్ దక్కే అవకాశం ఉంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే బలం ఆయనకు ఉంది. అంతేకాదు పార్లమెంట్ ఎన్నికల సమయంలో వాకిటిని మంత్రిని చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# ఏప్రిల్ 23న హైదరాబాద్ 'స్థానిక' ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు.. కేంద్ర ఎన్నికల సంఘం సోమ వారం షెడ్యూల్ విడుదల చేసింది. ఎమ్మెల్సీ ప్రభా కర్ రావు పదవీకాలం మే 1తో ముగియనుంది. తాజాగా విడుదలైన షెడ్యూల్ ప్రకారం. ఈ ఖాళీని భర్తీ చేసేందుకు మార్చి 28న నోటిఫికేషన్ విడుదల కానుంది.

దీంతో నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 4న నామినేషన్లు స్వీకరిస్తారు, ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 గడువు. ఏప్రిల్ 23న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. 25న ఓట్ల లెకింపు, ఫలితాలు వెల్లడిస్తామని ఈసీ తెలిపింది.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)



అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటీలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.


# అసెంబ్లీకి జగదీశ్‌రెడ్డి

ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి సోమవారం స్పీకర్ చాంబర్‌లో శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను జగదీశ్‌రెడ్డి కలిశారు. తనను అన్యాయంగా, ఏకపక్షంగా సభ నుంచి సస్పెండ్ చేశారని, ఇప్పటికైనా తన సస్పెన్షన్‌పై బులెటిన్ విడుదల చేయడంతోపాటు అసెంబ్లీ వెబ్‌సైట్‌లో పెట్టాలని స్పీకర్‌కు అందజేసిన లేఖలో జగదీశ్‌రెడ్డి కోరారు.కాగా అసెంబ్లీ లాబీలోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష చాంబర్‌కు వచ్చిన జగదీశ్‌రెడ్డిని సభ ఆవరణ నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కరుణాకర్ కోరారు. తనను సస్పెన్షన్ చేసినట్టు బులెటిన్ చూపిస్తే బయటకు వెళతానని జగదీశ్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. తాను అసెంబ్లీకి రావడంపై ఎలాంటి ఆంక్షలు లేవని పేర్కొన్నారు. సాయంత్రం మూడు గంటలకు బీఆర్ఎస్ శాసనసభాపక్షం కార్యాలయంలోనే జగదీశ్‌రెడ్డి గడిపారు.

# రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు

రాష్ట్రంలో ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. రోజువారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని స్పష్టం చేశారు.. ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలన్నారు. తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం సూచించారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు.. ఇక, ఎండల తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు.. ఎండ వేడిమికి విద్యార్థుల్లో డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు వీలుగా స్కూళ్లలో వాటర్ బెల్ మోగించాలని తెలిపారు.

# ఉగాదిలోపు రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు!




త్వరలోనే కేంద్రమంత్రి శోభకరాంద్లజే తెలంగాణకు వచ్చి అభిప్రాయసేకరణ జరుపుతారని తెలుస్తోంది. ఇది ముగిశాక ఒకనేత పేరుతో నామినేషన్ పత్రాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి.. మరుసటి రోజు అధ్యక్షుడి ప్రకటన ఉండొచ్చునని అంటున్నారు.అధ్యక్ష పదవి కోసం పార్టీలో పాత%-%కొత్త నేతల మధ్య 'జాతివైరం'స్థాయిలో ఇప్పటికీ సాగుతోంది. పార్టీ సిద్ధాంతాలు, హిందుత్వ భావాలున్న పాత నాయకులకే ఈ పదవి ఇవ్వాలని కొందరు పట్టు పడుతున్నారు. పార్టీలో చేరాక, ఎంపీగా, ఎమ్మెల్యేగా లేదా మరో పదవికో ఎన్నికయ్యాక పాత%-%కొత్త అంటూ ఉండదని కొందరు (గత మూడు, నాలుగేళ్లలో చేరి ఆయా పదవులు పొందినవారు) వాదిస్తున్నారు. పార్టీలో కొత్తరక్తం నింపి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికారంలోకి తీసుకొచ్చేందుకు అనేక మార్పులు చేయాల్సి ఉంటుందని ఈ వర్గం సూచిస్తోంది.

GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

## మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జెక్టులుంటే 12 సబ్జెక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది.

# సలాబత్పూర్ ఆలయ కమిటీ ఏర్పాటు

**కామారెడ్డి,(క్రైమ్ మిర్రర్):** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయానికి నూతన కమిటీని ఏర్పాటు- చేస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని పెద్ద శక్కర్గ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ లింగప్ప పటేల్, మాజీ ఎంపీపీ అనుసుయబాయి కుమారుడు రామ్‌పటేల్ ను చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ ధర్మకర్తల సభ్యులుగా శ్రీనివాస్, -కై-లాష్, నాగనాథ్, కుశాల్ రావు, పండరి, లక్ష్మిబాయిని నియమించారు. తనకు ఆలయ చైర్మన్ గా నియమించినందుకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు నూతన చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని, తెలంగాణ, మహరాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తుల ఆరాధ్య దైవం ఆంజనేయ స్వామి సేవలో ఉంటూ, భక్తులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాబోయే హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహిస్తామని నూతన చైర్మన్ రాంపటేల్ వెల్లడించారు.

# విరిగిపడ్డ స్టీరింగ్ రాడ్

**పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు**

**సిద్ధిపేట, (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సు స్టీరింగ్ రాడ్డు విరగడంతో పంటపొలాల్లోకి దూసుకెళ్లింది ఆర్టీసీ బస్సు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని ముత్తన్నపేట స్టేజి సమీపంలో బస్సు స్టీరింగి విరిగింది. సరిగ్గా కల్వర్టు వద్దకు వచ్చే సరికి స్టీరింగ్ రాడ్డు విరిగి పల్లెవెలుగు బస్ పంట పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో ప్రయాణికులు భయాందోళనతో కేకలు వేశారు. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నారు. స్టీరింగ్ రాడ్డు విరగడంతో వెంటనే రోడ్డు దింపడం జరిగిందని డ్రైవర్ తెలిపాడు. ప్రమాదాన్ని ఊహించి రోడ్డు దింపడంతో బస్సు పొలాల్లోకి దూసుకువెళ్లిందని, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పడు. ఏ ప్రమాదం జరగక పోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# హైడ్రాపేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైడ్రా పేరుతో లావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ఇలాంటి దందాలను చూస్తూ ఊరుకునేది లేదని సోమవారం ఆయన స్పష్టం చేశారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు- చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

# కెసిఆర్‌పై అసత్య ఆరోపణలు

## బండి సంజయ్‌పై పోలీసులకు బిఆర్ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణమాజీ సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ మండిపడింది. ఈ మూరకు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉన్నిక షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పొలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

# అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశౄఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

# కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

## మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ

## సిఎం రేవంత్, భట్టి తదితరుల రాక



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. దిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగం÷-రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్టపికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

## సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు

## సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఎఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి

## ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా

## అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బద్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు

## ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం : హరీశ్‌రావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఎంఎంటీస్ రైలు యువతిపై అత్యాచారయత్నం జరగటం, యువతి రైలు నుంచి దూకడం అత్యంత విచారించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు. ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని గుర్తుచేశారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.

# రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

## ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

# జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని

## బీఆర్ఎస్ స్పీకర్‌కు వినతి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఎడిటోరియల్

# పెరుగుతున్న విద్యుత్ వాడకం



### వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

**వే**సవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. మున్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం భారీగా అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# జవాబుదారీతనం లేని ఎయిండియా

**విమానాల ఆలస్యంపై సుప్రియా సూలే అసహనం**




ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణించాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్‌ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. మీరు ప్రయాణించే విమానానికి అలాంటి సమస్యే ఎదురైనట్లు వెల్లడించింది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్స్ వేదికగా పేర్కొంది.

# ఇంధన విధానంపై సమీక్షించాలి !




**క**రోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి. బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది.ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజ నాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యమ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు.

బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి

కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చని కూడా అంటున్నారు. సారహీన అంటే చౌడు నేలలను ఉపయోగించు కోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అలాగే సోలార్ పవర్‌పై మరింత విస్తృతంగా పరిశోధనలు జరగగాలి. విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుని, వాహనాలకు విద్యుత్ వాడకాన్ని ఉపయోగించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన పరిశోధనలు జరగాలి. దీని ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## మంచినే ఆలోచించాలి .. ఆచరించాలి!



మిడత ఓ అల్పప్రాణి. శక్తికి తగిన పని మాత్రమే చేయాలన్నదానికి అది సంకేతం. ఆశకు ప్రలోభాలకు లొంగి, భ్రమపడి మనిషి తలకు మించిన భారాన్ని మోయకూడదు. తుమ్మెద- సారాన్ని గ్రహిస్తుంది. అదే కోవలో, మనిషి తన శ్రవణేంద్రియాలతో మంచినే వినాలి. కర్మేంద్రియాలతో సత్కర్మాచరణ చేయాలి. ఏనుగును పట్టేందుకు గొయ్యి తీసి, పైన పచ్చని ఆకులు, కొమ్మలు పరుస్తారు. ఆశతో కూడిన కోర్కెలతో ఏనుగు అటుగా వెళ్ళి గోతిలో పడిపోతుంది. కోరికలు అదుపులో లేకుంటే మనిషి పరిస్థితీ అంతే! తేనెటీగ నిరంతర శ్రమకు నిదర్శనం. కష్టపడి తేనెను సేకరించి, దాచిపెడుతుంది. తిరిగి శ్రమిస్తూనే ఉంటుంది. ప్రతిబంధకాలెదురైనా, సాధకుడు తన ప్రయత్నాన్ని పట్టుదలగా కొనసాగించాలన్న సత్యాన్ని అది చెబుతుంది. లేడిది విశ్లేషణా శక్తి. తాబేలు ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది. ముంగిస- దొరికినదే పెన్నిధిగా భావిస్తుంది. ఇవన్నీ మనిషి గ్రహించాల్సిన సూత్రాలు. సాలీడు లాలాజలంతో గూడు అల్లుకొంటుంది. దానిలో చిక్కువడదు. అలాగే మనిషి బంధాలు, మమకారాలు, నేను-నాది అనే ఊబిలో చిక్కుకోరాదు. ఆత్మరక్షణా కవచాన్ని సృష్టించుకోవాలి. పరమాత్మ తత్వాన్ని అర్థం చేసుకోవాలి.నూరేళ్ళ జీవితం- భగవానుడిచ్చిన వరం. మనిషి చుట్టూ ఉన్న ప్రపంచం ఆనందంగా ఉండాలి. అందుకు అతడు సత్యశోధకుడు కావాలి. జీవరాశుల్ని గురువులుగా భావించే తీరుతో, మరింత జ్ఞాన సంపన్నుడు కావాలి!

# నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

## దేశీయంగా రైతులను ప్రోత్సహించాలి



shutterstock.com · 1739680172

**మ**న అసవరాలు తీరేలా, మనకు ఆహారాన్ని సమకూర్చేలా దేశీయ వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. వాణిజ్య పంటలను సాగు చేసే రైతులను భారీగా ప్రోత్సహించాలి. వాణిజ్య పంటల సాగుద్వారా లభించిన ఆదాయాన్ని ఆ కుటుంబాలకు చెందేలా చేస్తే వారికి పంటల సాగుపై ఆసక్తితో పాటు ఆదాయం కూడా వస్తుంది. ప్రధానంగా వంటనూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు పెంచాలి. ఇందులో నువ్వులు, వేరుశనగ, కొబ్బరి, కుసుమలు, పొద్దుతిరుగుడు ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ఇస్తే..రైతులు కూడా లాభపడతారు. దేశీయంగా వంటనూనెల ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే విదేశాల నుంచి నూనెల దిగుమతి చేసుకోవాల్సన ఖర్మ ఉండదదు. ఇంధనం, వంటనూనెలపై మనం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకునే అవకాశాలను పాలకులు పరిశీలించడం లేదు. కనీసం వంటనూనెలకు అసవరమైన వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలను పండించి దేశానికి అసవరమైన ఉత్పత్తులు స్వయం సమృద్ధి సాధించాలన్న సంకల్పం పాలకుల్లో కనిపించడం లేదు. అసలు ఇలాంటి ఆలోచన పాలకుల్లో ఉన్నట్లుగా కూడా గోచరించడం లేదు. ఈ క్రమంలో మనం విదేశాలపై ఆధారపడడం, విపరీతంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయడం జరుగుతోంది. దీంతో మన సంపాదన అంతా విదేశాలకు తగులబెట్టాల్సి వస్తోంది. వాణిజ్య పంటల సాగు ఇప్పటి వరకు రైతులకు ఆర్థికంగా పెద్దగా దోహదం చేయడం లేదు. ప్రధానంగా వంటనూనెలను దేశీయంగా తయారు చేసుకోవాలి. అలాగే వంటనూనెల ఉత్పత్తికి అసవరమైన నూనెగింజల ఉత్పత్తికి

ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానంపై ఓ గట్టి నిర్ణయం తీసుకుని మనం వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దీంతో అటు రైతులకు కూడా మేలు జరుగుతుంది. చౌడు నేలలను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. ప్రత్యామ్నాయ పంటలు మనకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా పాలకులు ఆలోచనలుచేయాలి. ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవడంలో భాగంగా మనకున్న సారవంతమైన నేలలను, నదీజలాలను ఉపయోగించి మన పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాలి.వరి, గోధుమ పంటల సాగు ఎండుగడ్డిని సమకూరుస్తుంది. ఇదే పశువులకు ముఖ్య ఆహారం. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి బాలలకు పోషకాహారం సమృద్ధిగా లభించేందుకు దోహదం జరుగుతోంది. పాడిని, మాంసం కోసం కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకాన్ని కూడా పెంచుకునేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాల్సి ఉంది.





# ముప్పైఏళ్ళ దూరం.. గుర్తుకొచ్చిన బాల్యం..!

## బ్రతుకు బాటలో ఎవరి దారి వారిదైనా.. ఏకమైన ఈ ఒక్క రోజు..

## నెమరేసుకున్న తీపి గుర్తులు.. గురువులతో సహబంతి భోజనాలు..

## మిర్యాలగూడ వేదికగా అడవిదేవులపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**మిర్యాలగూడ(క్రైమ్ మిర్రర్):** చిన్ననాటి తీపి గుర్తులకు ముప్పై రెండేళ్లు.. వృత్తి పరంగా తమ పనులు తాము బిజీగా ఉన్నా.. గురువుల ఆశీర్వాదం కోసం ఒక్కటయ్యారు.. చిన్న నాటి కొంటె చేతలు, అప్పుడాడిన కోతి కొమ్మచ్చలను నెమరేసుకున్నారు.. బాల్యాన్ని వీడి బ్రతుకు బాటపట్టిన, ఆ విద్యార్థులకు నేటికీ ముప్పై రెండేళ్లు..విద్య నేర్పిన గురువులకు వాళ్లంతా..రుణపడి ఉన్నామన్న సంగతిని ఓ వేదిక కన్నుల పండుగగా మారింది..అడవిదేవులపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల ఆనంద కేళి అందరిని అబ్బురపరిచింది. పదవ తరగతి ముగిశాక.. ఉన్నత చదువుల వేటలో.. బతుకు బాటలో ఎక్కడెక్కడో స్థిరపడ్డారు ఆ విద్యార్థులు.. మళ్లీ ఇన్నాళ్లకు.. బాల్యం గుర్తొచ్చిందో.. అమ్మ ఒడిలాంటి అడవిదేవులపల్లి ప్రభుత్వ పాఠశాల పిలిచిందో.. నిర్దిష్టంగా తెలియదు కానీ.. అందరూ ఒకచోట కలిసి బాల్యపు తాలూకా జ్ఞాపకాలను.. ప్రస్తుత పరిస్థితులను ఓ వేదికపై చర్చించుకున్నారు.. అపూర్వ విద్యార్థులు. మిర్యాలగూడ పట్టణంలోని స్వాగత్ గ్రాండ్ లో ఆదివారం గ్రాండ్ గా చేసుకున్నారు.. అడవిదేవులపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముప్పై రెండేళ్ళ క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం జరుపుకున్నారు.. నాడు చదువు నేర్పిన గురువులను సన్మానించి.. సంతోషించారు.. తమతో పాటు చదువుకొని ఆర్థికంగా వెనుకబడిన మిత్రుల పిల్లల చదువుల కోసం ఒక్కొక్కరికి ఇరవై ఐదువేల రూపాయల చొప్పున నలుగురికి అందజేసి తమ స్నేహాన్ని అందెలమెక్కించారు.. అపూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన నాటి ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రాంమోహన్, ప్రభాకర్ రెడ్డి, వెంకట నారాయణలతో ముచ్చటించి.. నాటి అల్లర్లను గుర్తు చేసుకొని కంటి నిండా కన్నీళ్లతో గుండెను బరువెక్కించారు... తమ బ్రతుకుకు బాటలు వేసిన అధ్యాపకుల ఆశీర్వాదం తీసుకున్నారు.. వారితో పాటు చదువుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారి పిల్లల చదువుల కోసం ఆర్థికంగా చేయూతనివ్వడం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పడం చిన్న మాటే.. విద్యార్థులను ఉన్నతంగా ఉంచిన గురువులు, గురువుల ఆశీర్వాదం కోసం విద్యార్థులు.. ఈ సంబూరం వేల మంది గుండెల్లో గూడు కట్టిందనే చెప్పుకోవాలి..



## యూనివర్సిటీ బోధన సిబ్బంది సమస్యను కేంద్రమంత్రికి వివరించడం హర్షనీయం

గండిపేట్(క్రైం మిర్రర్): యూనివర్సిటీ బోధన సిబ్బందికి, సుధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈపిఆర్‌సి ఆరియర్స్‌పై స్పందించిన పార్లమెంట్ సభ్యుల చోరవ హర్షనీయమని తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ బి.విద్యాసాగర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావాల్సిన ఏడు వేతన సవరణ సంఘం అరియర్స్‌ను విడుదల చేయలని కోరుతూ సోమవారం పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నాయకత్వంలో పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలసీతారామన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ వర్సిటీ బోధన సిబ్బంది ఏడవ వేతన సవరణ సంఘం ఆరియర్స్ విషయంలో సహకరించమని వారికి కేంద్రం నుంచి రావాల్సిన 17.5 కోట్ల రూపాయలను సెంట్రల్ గ్రాంట్‌గా రిలీజ్ చేయాలని విన్నవించారు. ఈసందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం(టిఎఎస్ఎ) వినతిపత్రాన్ని కూడా జత చేస్తూ వారు ఆర్థిక శాఖ మంత్రికి అందించారు. ఈటెల రాజేందర్‌తో పాటు ఇతర పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నాగేష్‌లు ఉన్నారు. యూనివర్సిటీ బోధన సిబ్బందికి, సుధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈపిఆర్‌సి ఆరియర్స్ సెంట్రల్ గ్రాంట్ విషయంలో చోరవ తీసుకోన్నందుకు ఈటెల రాజేందర్, ఇతర పార్లమెంట్ సభ్యులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం కృతజ్ఞతలు తెలియజేశారు.

## నడిరోడ్డుపై ఆగిపోయిన ఆర్టీసీ బస్సు

### రిపేర్‌కు సహకరించిన ట్రాఫిక్ పోలీసులు




**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా నడిరోడ్డుపై నిలిచిపోయింది. రిపేర్ కావడంతో ముందుకు జరగలేకపోయింది. విషయంలో తెలుసుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, సీఐ రాజేందర్‌గౌడ్‌కు సంఘటన స్థలానికి చేరుకోని గేర్ రిపేర్‌కు డ్రైవర్‌కు సహకరించి బస్సును స్టార్ చేయించారు. అనంతరం బస్సును స్టార్ట్ చేసి పకక్కు జరిపించారు. ఈ సందర్భంగా ఏర్పాడిన ట్రాఫిక్‌ను క్లీయర్ చేయించారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

**గండిపేట్(క్రైం మిర్రర్):** సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారుతుందని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ అన్నారు. మణికొండ శివాజీనగర్ కాలనీకి చెందిన బొక్క సునితకు సీఎం సహాయ నిధి నుంచి 32 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకున్న వెంటనే సీఎం సహాయ నిధి అందుతుందన్నారు. ఇందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పేదలను ఆదుకునేందుకు తమవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, యాలాల నరేష్, రాజ్, శ్రీరాములు, గంగాధర్, మహదేవ్, శివగంగ తదితరులు పాల్గొన్నారు.





## సొంత నిధులతో బోరు వేయించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్



**చౌటుప్పల్, మార్చి 24, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాల్టిలో నీటి కొరతను తెలుసుకొని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు కాంగ్రెస్ నేత బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పూనుకున్నారు. తన సొంత భూమిలో సొంత నిధులతో బోరు వేయించి మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపాల్టికి అప్పగించారు. విప్లవ్ పెద్ద మనస్సుకు అంతా అభినందనలు తెలిపారు. ఇటీవల అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ విప్లవ్ ముందుకు వెళ్తున్నారు. ఆయనకు పేదల పట్ల ఉన్న ఈ ప్రేమతో మంచి నాయకుడుగా ఎదుగుతారని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. ఎక్కడా కూడా రూపాయి ఆశించకుండా సేవే పరమావధిగా ముందుకు పోతున్న బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మున్ముందు మరిన్ని సేవలు చేయడంతో పాటు, రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహా రెడ్డి, డీఈఈ రాములు, మాజీ ఉప సర్పంచ్ గోవిందరాజు, సంతోష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ కేసులో ఆసపత్రి డైరెక్టర్ అరెస్టు

గండిపేట్(క్రైం మిర్రర్): తీసుకున్న భవనంలో అద్దె లీజ్ పూర్తైనా ఖాళీ చేయకుండా నకిలీ దస్తావేజులు సృష్టించి ఆస్తిని కాజేయాలని చూసిన ఓ డాక్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిరేవుల ప్రాంతానికి చెందిన దివంగత మహ్మద్ గౌస్ ఉద్దీన్‌కు సంబంధించిన భవనం ఉంది. గతంలో ఆసుపత్రి నిర్వహణ కోసం ఆరోన్ ఆసుపత్రి ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అలియమ్మ సెబాస్టియన్ లీజ్‌కు తీసుకుంది. 2021లోనే అద్దె ఒప్పందం గడువు ముగిసినప్పటికి ఆసుపత్రి ప్రాంగణాన్ని ఖాళీ చేయడం లేదు. ప్రశ్నిస్తే గడువు ఇంకా పూర్తి కాలేదని చెబుతూ నకిలీ దస్తావేజులు సృష్టించి మోసం చేస్తుంది. ఇదే విషయాన్ని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఆధారాలను సేకరించి ఆలియమ్మ సెబాస్టియన్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## మత సామారస్యానికి ప్రతీక రంజాన్

నూతనకల్(క్రైమ్ మిర్రర్) : మండల కేంద్రంలోని మజీద్ లో ముస్లిం మైనారిటీ లకు మాజీ మండల కోఆప్షన్ సభ్యులు జాకీర్ సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నూతనకల్ పిఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి హాజరయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి వేదిక రంజాన్ మాసం అని కుల, మతాలకు అతీతంగా బ్రతకడం బక్క భారతదేశానికే సాద్యం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణా నాయక్ మండల కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి బంటు బద్రీ మైనారిటీ నాయకులు జహంగీర్,అబ్బాస్ అలీ, షకీల్ యువజన కాంగ్రెస్ మండల ఉపాద్యక్షులు పాల్వాయి కార్తిక్‌లి యువజన కాంగ్రెస్ నాయకులు మట్టిపల్లి లింగేష్ యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తాగు,సాగు,నీటికోసం గంధమల్ల నిర్మాణం పనులు ప్రారంభించాలి...

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య



**హైదరాబాద్, మార్చి 24(క్రైమ్ మిర్రర్):** సోమవారం రోజు నిర్వహించిన అసెంబ్లీ లో రేషన్ డీలర్ల సమస్యల పై , గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం పై,అదేవిధంగా పలు కాల్వల మరమ్మతులు పైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతుఆలేరు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన కరువు పీడిత ప్రాంతం ఇక్కడ ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక అందరూ వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తారనీ అన్నారు.సాగునీటికి తాగునీటికి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో తలాపునే ఉన్న తపాసు పల్లి ,నవాబుపేట రిజర్వాయర్ నుండి రాజపేట,గుండాల మండలాలకు శాశ్వత ప్రతిపాదికన నీటి కేటాయింపు చేసి కాలువలకు మరమ్మతులు చేసి సాగునీరు అందించాలని కోరారు. ఆలేరు నియోజకవర్గానికి వరప్రదయిని అయిన గంధమల్ల రిజర్వాయర్ కు ఈ ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి రిజర్వాయర్ ను తొందరగా పూర్తి చేయాలని కోరారు.

**రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి.**

ఎలక్షన్స్ ముందు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు హామీ ఇచ్చిన విధంగా ప్రతి డీలర్కు 5000 రూపాయల వేతనము, క్వింటాలుకు 3000 కమిషన్ ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లిస్తామని మాట ఇవ్వడం జరిగింది మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వారికి ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

# మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం

## రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి



గండిపేట్(క్రైం మిర్రర్): మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయం ముందు సోమవారం మున్సిపల్ సంఘం మండల కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ధర్నా నుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ సంస్థలో అన్ని విభాగాల్లో పనిచేసేటువంటి కార్మికుల అందరిని పర్మినెంట్ చేయాలని అన్నారు. పర్మనెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ అసెంబ్లీలో మున్సిపల్ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి అధీనంలోనే ఉన్నది వెంటనే కార్మికులకు జీతాలు పెంచాలన్నారు. కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం జరిగి మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. కార్మికుడు మరణిస్తే 30 వేల రూపాయలు దాన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలి. పండుగ, జాతీయ, సి ఎల్, సెలవులు అమలు చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అదేవిధంగా 60 సంవత్సరాలు పైబడిన మరియు అనారోగ్యం పాలైన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి ఒకసారి కిట్టు ఇస్తున్నారు. సంవత్సరానికి రెండు సార్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. మున్సిపల్ కార్మికల సమస్యలు పరిష్కరించకుంటే కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు .పోరాడితే పోయేదేమీ లేదు బానిక సంఖ్యలు తప్ప అని మన్నిపడ్డారు పాలకులు ఎవరు వచ్చినా బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించడం లో విఫలమవుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సంఘం నాయకులు, ఏ.రాజు, ఏ.సాయిలు, నరసింహ, శ్రీకాంత్, నరేష్, పెంటయ్య, అండాలు, కలమ్మ , శాంతమ్మ , మంగమ్మ , శివరాణి, లక్ష్మమ్మ , కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు చేసిన యువరైతు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రానికి చెందిన యువరైతు ఇమ్మారెడ్డి రాజబహుదూర్ రెడ్డి స్వంతంగా ఏర్పాటు చేశారు.సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం ప్రజలతో పాటు పేదలకు, విద్యార్థు లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సామాజిక కార్యక్రమాలు చేయటం తృప్తిని ఇస్తుంది అని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన పిట్లం ఏఎంసీ చైర్మన్





**నిజాంసాగర్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను మండలంలో ఆయా గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు రూ.6లక్షల విలువైన చెక్కులను సోమవారం పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటీ మనోజ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,పిట్లం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి(వకిల్),సాయులు,దత్తు పాల్గొన్నారు.

## నాంపల్లి లో ఆశ వర్కర్ల అక్రమ అరెస్ట్




**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ ఆశ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు వెళ్లడానికి బయలు దేరుతున్న ఆశా వర్కర్లను ఒకరోజు ముందే ఆడవారని కూడా చూడకుండా రాత్రికి రాత్రే అరెస్టు చేశారు. పోలీసులు నిర్ధాక్షిణ్యంగా అక్రమ అరెస్టు చేయడాని ఆశాలు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ తమ సమస్యల సాధన కోసం చలో హైదరాబాద్ కు బయలు దేరుతున్న ఆశ వర్కర్లను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టులు చేయడం ఈ ప్రజా ప్రభుత్వానికి సబబు కాదని అన్నారు. అక్రమ అరెస్టులు, అనచివేతలు, పోలీసు నిర్బంధాలు చేసిన ప్రభుత్వాలు చరిత్రలో ఏమైనాయో మీరు చూస్తూనే ఉన్నారని, మన ప్రభుత్వం మన ప్రజల ప్రభుత్వం అనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కార్మికులకు, ఆశ కార్మికులకు ఫిక్స్ వేతనం అనేది 18000 చేసి వెంటనే అమలుపరిచాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అరెస్ట్ అయిన వారు జిల్లా అధ్యక్షురాలు డి మహేశ్వరి సిఐటియు మండల కార్యదర్శి వైరం దయానంద, ఎద్దుల సునీత లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ నీ విమర్శించే అర్హత కానీ స్థాయి కానీ కేటీఆర్ కి లేదు

## జిల్లాయూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి విజయ్ భాస్కర్



**కోదాడ, మార్చి 24( క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట ఓ సభలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను చిలుకూరు మండల యూత్ కాంగ్రెస్ తీవ్రస్థాయిలో ఖండించింది. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రెస్ మీట్ లో,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాస్కర విజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ గౌడ్ మాట్లాడుతూ..అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి కానీ అర్హత కానీ కేటీఆర్ కి లేదని. పదేళ్ల పరిపాలనలో ఇచ్చిన హామీలు ఇచ్చినట్టుగానే మిగిల్చి తెలంగాణను అప్పుల పాలు చేసి పురుగులా పీల్చుకుతిన్న  వైనం కల్వకుంట్ల కుటుంబాన్నిదని పేర్కొన్నారు..ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు చేస్తున్న నిర్విరామ అభివృద్ధిపై అసూయతో తట్టుకోలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న కేటీఆర్ దిష్టిబొమ్మ తగలబెట్టడం కూడా మాకు ఇష్టం లేదని, దిష్టిబొమ్మ తయారీకి మూగ జివాలు తినే మోపు గడ్డి వాడటం కూడా ఇష్టం లేదని పేర్కొంటూ కేటీఆర్ చిత్రపటాలను వినూత్న రీతిలో చేతితో చించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ యూత్ నాయకులు దొంతగాని నరసింహారావు,  కొండ నరేష్, గుండు వినయ్సోషల్ మీడియా వారియర్స్ సుమంత్ షరీఫ్,  యడవల్లి వెంకటేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్సి శంకర్ నాయక్‌ను స్వాగతించి సన్మానించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఎంఎల్సి కె.శంకర్ నాయక్‌ను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి ఆత్మీయంగా స్వాగతించి సన్మానించారు.ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సిగా ఎన్నికైన శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ కార్యాలయానికి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, ఆయనకు పూల మొక్కను అందించి, సంత్ సేవలాల్ చిత్రపటం, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాసశర్మ, తహశీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లాల్, పుష్పలత, సురేష్, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, మండల వ్యవసాయ అధికారి సైదానాయక్, ఆర్ఐ రామకృష్ణ, సత్యనారాయణ, ఎంఇఓలు బాలాజీనాయక్, బాలునాయక్,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, జమాల్ తదితరులు కూడా పాల్గొని శంకర్ నాయక్‌ను పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బాలాజీ రామకృష్ణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**చౌటుప్పల్, మార్చి 24, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి దేవి వారల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం, సహస్రనామ పుష్పార్చన కార్యక్రమం, ధ్వజారోహణం, హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తదుపరి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, సభ్యులు ఎలకరాజు నాగరాజు, చింతల ప్రభాకర్ రెడ్డి, కానుగు శేఖర్ ముదిరాజ్,  బత్తుల శ్రీశైలం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ గుప్తా, ఉష్కాగుల శ్రీనివాస్, ఆరుట్ల లింగస్వామి, నకరెకంటి శ్రీశైలం, ఊదరి యాదయ్య, నల్ల గణేష్, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఊదరి మారయ్య, గట్టు పవన్, చెవ్వగొని మహేష్, గౌడ్, బాల్యం వెంకటాచలపతి, చిక్క నరసింహ, గ్రామ ప్రముఖులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

### పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ప్రభుత్వం పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతోందని పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం అల్లాపూర్ తాండాకు చెందిన లక్ష్మణ్ కుమారుడు చదువుకోవడానికి అంగన్వాడీ కేంద్రానికి వెళ్ళాడు. అక్కడ సమయానికి అంగన్వాడి టీచర్ లేకపోవడంతో ఆడుకుంటున్న సమయంలో అంగన్వాడీ ఆవరణంలో ఉన్న ఉపాధి హామీ సూచిక బోర్డు కూలి విద్యార్థి మరణించడం తో పరిగి ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ కసుల కోసం 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 25-3-2025 7

# చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి: జవ్వాజీ సాత్విక

**చౌటుప్పల్, మార్చి 24, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): :** ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన ఘటన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... జవ్వాజీ సాత్విక (28), అనే మహిళా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని 2025 మార్చి 24న పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదారు తెలిపిన వివరాల ప్రకారం జవ్వాజీ సాత్విక (28), గ్రామం వెంకిర్యాల , బీబీనగర్ మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా గా తెలిపారన్నారు. ఆమె తన రెండవ ప్రసవం కోసం చౌటుప్పల్ లోని తన తల్లి అయిన ఈసం లింగమ్మ ఇంటికి ప్రసవం కోసం వచ్చానని తెలిపారన్నారు. తన రెండవ ప్రసవం కోసం, 6వ నెల నుండి, ఆమె చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ని సందర్శించి కార్డును పొందింది. ఆమెకు ప్రతి 15 రోజులకు ఒకసారి పరీక్షలు జరిగాయనీ, 2025 మార్చి 10న, వారు ప్రభుత్వ ఆసుపత్రిలో టీవీ స్కాన్ చేయించుకున్నారు. అక్కడ స్పష్టంగా లేకపోవడంతో, డాక్టర్ అలివేలు తనను తన ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి రూ. 2,000 వసూలు చేసి తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని చెప్పి తనను తిరిగి పంపించిందని ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు. 2025 మార్చి 12న, ఆమె ప్రభుత్వ ఆసుపత్రికి మళ్లీ వెళ్ళినప్పుడు, వైద్యులు తనను పరీక్షించి, అంతా బాగానే ఉందని చెప్పారు. అన్ని పత్రాలను పరిశీలించిన తర్వాత, మరుసటి రోజు రమ్మని తెలుపగా, 2025 మార్చి 13న, వారు డెలివరీకి కోసం వెళ్లినట్లు తెలిపారు. ఆ రోజు, ఆమె చాలా అవమానానికి గురైనట్లు తెలిపిందన్నారు. డాక్టర్ అలివేలు, డాక్టర్ శిల్ప, డాక్టర్ దేవేందర్ లు తన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. తన పేదరికం గురించి అవమానించి, అసభ్యకరమైన పదజాలంతో తనను దుర్భాషలాడారని ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు. ఇది తనకు మానసిక క్షోభ కలిగించిందని తెలిపారన్నారు. తన ప్రాణాన్ని కాపాడటానికి త్వరగా వైద్య సహాయం అందించమని ఆమె వేడుకున్నప్పుడు, తనను రక్షించాల్సిన వైద్యులు చాలా నిరుత్సాహపరిచే విషయాలు చెప్పారని తెలిపారన్నారు. తనలాంటి పేదవారికి ఇద్దరు పిల్లలు ఎందుకు అవసరమా అనీ, ప్రభుత్వ ఆసుపత్రిలో వారిని ఇబ్బంది పెట్టే బదులు డెలివరీ కోసం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారన్నారు. సాత్విక తమ దగ్గర డబ్బులు లేవని ఆమె చెప్పినప్పుడు, అక్కడి సిబ్బంది, "నీ దగ్గర డబ్బులు లేకపోతే చనిపోవాలా?" అని అలివేలు అనే డాక్టర్ తనను కోపంగా తిట్టి, ఆపరేషన్ థియేటర్ కి తీసుకెళ్లి, తన దుస్తువులు మార్చారని తెలిపారన్నారు. సిబ్బంది తనకు ఆపరేషన్ కు సంబంధించిన దుస్తువులు వేసి, మత్తు ఇంజెక్షన్ ఇచ్చారని తెలిపారన్నారు. అనంతరం తనకు మళ్ళీ పరీక్షించిన తరువాత డాక్టర్ల మాటలు తనను భయంతో, ఆందోళనకు గురయ్యానని తెలిపారన్నారు. పరీక్ష తర్వాత, డాక్టర్ తనతో, 'నీ గుండె చాలా వేగంగా కొట్టుకుంటోంది. మేము ఆపరేషన్ చేస్తే, నువ్వు చనిపోతావు. తల్లి లేదా బిడ్డ భద్రతకు మేము హామీ ఇవ్వలేము. నువ్వు ఇక్కడ చనిపోతే, మా ఉద్యోగాలు పోతాయి. నల్గొండ లేదా కోటి ఆసుపత్రికి వెళ్లాలని సూచించినట్లు తెలిపారన్నారు.' ఈ విషయమై హాస్పిటల్ ఆవరణలో ఉన్న తన అమ్మ, అమ్మమ్మ, తన భర్త, తన తాత లకు ఈ విషయం తెలియజేశానని తెలిపారన్నారు. వారు, 'డాక్టర్ అలివేలు ను తన హాస్పిటల్ లో స్కాన్ చేసినప్పుడు తమకు ఎందుకు చెప్పలేదు?' అని అడిగారన్నారు. అందుకు వారిని దురుసుగా ప్రవర్తించి బలవంతంగా, ఆసుపత్రి నుండి బయటకు నెట్టారని తెలిపారన్నారు. ఈ విషయమై తన తాత సదరు డాక్టర్ అలివేలు ప్రశ్నించగా ఎలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. అనంతరం తమకు తెలిసిన జర్నలిస్టులను సంప్రదించగా వారు అక్కడికి వచ్చి ముగ్గురు వైద్యులతో మాట్లాడటానికి ప్రయత్నించగా, వారు మాట్లాడటానికి నిరాకరించారని తెలిపారన్నారు. వెంటనే, తన కుటుంబ సభ్యులు, తన పరిస్థితిని గ్రహించి, తనను ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడ ఆమె అరగంటలోపు ఒక పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారన్నారు. ఆమె, తన కుమార్తె ఇద్దరూ సురక్షితంగా ఉన్నట్లు తెలిపారన్నారు. గర్భిణీ స్త్రీలను అగౌరవ పరచడం, దుర్భాషలాడడం, అవమానించడం, వారిని ప్రైవేట్ ఆసుపత్రులకు (వారి స్వంత ఆసుపత్రుల) కు పంపినందుకు డాక్టర్ అలివేలు, డాక్టర్ శిల్ప, డాక్టర్ దేవేందర్ లపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని, చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రికి తనలాంటి ఎందరో పేద గర్భిణీలు వస్తుంటారని, వారిని తనలా ఇబ్బంది పెట్టకుండా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారన్నారు. జవ్వాజీ సాత్విక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.



## ఎంఎల్సీ కేతావత్ శంకర్ నాయక్‌కు మిర్యాలగూడ జర్నలిస్టుల అభినందనలు

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్‌కు మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్‌లో స్థానిక జర్నలిస్టులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో ఖాజా హామీదుద్దీన్, ఎండి. అస్లాం, జి. వెంకన్న, కె. నాగయ్య, ఖాజా నాజిముద్దీన్, ఎండి. అయూబ్, అశోక్, రమేష్, మంద సైదులు, పి. యాదగిరి, జి. మహేష్, టీ. రాజారం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాము

### కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కుల్కచర్ల మండలంలోని అల్లాపూర్ గ్రామంలో ఉపాధి హామీ సూచిక బోర్డు గోడకూలి నాలుగు సంవత్సరాల చిన్నారి చనిపోవడం చాలా బాధాకరం అన కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తను ఢిల్లీలో ఉన్నందున జిల్లా కలెక్టర్ ప్రతి జెన్ గారితో మాట్లాడి మృతుడి తల్లి అంగన్వాడి ఆయా పోస్ట్ ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అందుబాటులో లేనందున వారి ఆదేశాలన మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ద్వారా అంత్యక్రియల నిమిత్తం 5000 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి సోషల్ మీడియా కన్వీనర్ పి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ జలదినోత్సవ వేడుకలు

**శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ తుక్కుగూడ బ్రాంచ్ ఏర్పాటు చేసిన డ్రాయింగ్ పోటీలు**

**పోటీలలో మొదటి బహుమతి గెలుచుకున్న ఏడవ తరగతి విద్యార్థులు రిశ్వంత్, కృషిక**








**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం తుక్కుగూడ జడ్పీహెచ్ఎస్ (బి) ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ తుక్కుగూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు ఈ పోటీలు రంగారెడ్డి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా టాబ్లెట్స్ ఫోన్,రెండవ బహుమతిగా,సైకిల్ మూడో బహుమతిగా స్మార్ట్ వాచ్, కన్సోలేషన్ ప్రైజ్ గా స్కూల్ బ్యాగులను అందజేశారు. తుక్కుగూడ పాఠశాలలో మొదటి బహుమతి గెలుపొందిన ఇద్దరు విద్యార్థులకు తుక్కుగూడలోని లక్ష్మి హాస్పిటల్ యాజమాన్యం విద్యార్థులను అభినందిస్తూ వారికి రెండు సైకిళ్లను బహుమతిగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళాపోషణలో రాణించాలని విద్యార్థులకు సూచించారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు లక్ష్మీ హాస్పిటల్ యాజమాన్యం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ జపాల భావన సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పరిగి పట్టణంలోని అయ్యప్ప కాలనీలో సోమవారం పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, సయ్యపల్లి మాజీ సర్పంచ్ వెంకట రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం పున ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మారుతీ కిరణ్ బూనేటి



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని నందిగామ గ్రామంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో బిజెపి పార్టీ పరిగి నియోజకవర్గ ఇన్చార్జి మారుతి కిరణ్ బూనేటి వారి సతీమణి అర్చన బూనేటితో కలిసి సోమవారం పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్, ఎల్లారం శేఖర్ రెడ్డి,మామిడి జనార్దన్ రెడ్డి, మామిడి యుగేందర్ రెడ్డి,యన్యం అమర్నాథ రెడ్డి,చింతల రూపేష్ రెడ్డి,నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాలలో ప్రజా సమస్యలను పరిష్కరించండి.....

**పలు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని సమర్పించిన కాంగ్రెస్ నాయకులు**



మహేశ్వరం ప్రతినిది (క్రైమ్ మిర్రర్): తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల గ్రామంలో ఉన్నటు వంటి ప్రజా సమస్యలను పరిస్కారించాలని మున్సిపల్ కమిషనర్ కీ.. వినతి పత్రం అందచేసిన కాంగ్రెస్ నాయకులు.ప్రమాదాలకు అడ్డాగా మారిన ఎ సి సి మూల మలుపు వద్ద సూచిక బోర్డు,మిర్రర్ ఏర్పాటు చేయాలని తెలిపారు,వండర్ల పార్క్ నుండి వ్యవస్యాయ మార్కెట్ గోడౌన్ వరకు విధి దీపాలు ఏర్పాటు,గాంధీ ఎక్స్ రోడ్ నుండి సర్దార్ నగర్ ఎక్స్ రోడ్ వరకు విధిదీపాలు ఏర్పాటు, కూరగాయల విక్రయ మార్కెట్ నీ వినియోగించుకునేలా వెంటనే చర్యలు తీసుకోవాలని తుక్కుగూడ మున్సిపాలిటీ వాణి రెడ్డికి రావిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు..మహేశ్వరము మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండు రంగారెడ్డి, బాలరాజ్ ముదిరాజ్,గోవర్ధన్ రెడ్డి.వినతి పత్రం అంద చేసారు.




## ఆస్తిపన్ను వసూలులో మిర్యాలగూడ మున్సిపాలిటీకి నాలుగో స్థానం

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆస్తిపన్ను వసూలులో రాష్ట్రంలోని పది మున్సిపాలిటీల్లో నాలుగో స్థానంలో నిలిచింది. మున్సిపల్ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, కమీషనర్ ఏండి. యూసఫ్ ఈ వివరాలను వెల్లడించారు.మున్సిపాలిటీ ఒక్క రోజులో రూ. 50 లక్షల వసూళ్ల లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, ఇప్పటి వరకు సుమారు రూ. 44,79,858 వసూలైనట్లు తెలిపారు. నిన్నటి వరకు మొత్తం రూ. 33 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.ఆస్తిపన్ను వసూళ్లను మరింత ఊపందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు, రాబోయే రోజుల్లో వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు వారు తెలిపారు.

## పన్నుల చెల్లింపుతోనే మున్సిపాలిటీల అభివృద్ధి : మారం శ్రీనివాస్



మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇంటి పన్ను, వాణిజ్య పన్నుల వసూలు ప్రక్రియ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ నేతృత్వంలో కొనసాగుతోంది. ఇందులో మున్సిపల్ అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకుడు, సామాజికవేత్త మారం శ్రీనివాస్ తన ఇంటి పన్ను చెల్లించి, ఇతర ప్రజలను కూడా పన్నులు సమయానికి చెల్లించాల్సిందిగా ప్రోత్సహించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా తమ వంతు పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.పన్నుల ద్వారా మున్సిపాలిటీలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్య సదుపాయాలను మెరుగుపరచుకోవచ్చని మారం శ్రీనివాస్ వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని, అందుకే ప్రతి పౌరుడు గృహ, వాణిజ్య పన్నులను సమయానికి చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రావణి, ఆర్.ఐ మజీద్ ఖాన్, సెక్షన్ వర్కర్ నాగయ్య, బిల్లు కలెక్టర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# టాటా కార్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా 'ఛావా' హీరో

న్యూఢిల్లీ: బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నట్లు ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ వెల్లడించింది. తమ ప్యాసింజర్, ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణి ప్రచారానికి ఆయన తోడ్పడనున్నట్లు తెలిపింది. ఐపీఎల్ సీజన్ సందర్భంగా కొత్త టాటా కర్వ్ ప్రచార కార్యక్రమంతో ఈ భాగస్వామ్యం ప్రారంభమవుతుందని వివరించింది. ఇందుకోసం 20 సెకన్ల నిడివితో 'టేక్ ది కర్వ్' పేరిట ప్రకటనలు రూపొందించినట్లు సంస్థ పేర్కొంది. ఈ నేపథ్యంలో టాటా మోటర్స్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక రీల్‌ను కూడా పోస్ట్ చేసింది. ఇందులో కౌశల్ కంపెనీ తాజా కారు కర్వ్‌ను ప్రమోట్ చేస్తూ కనిపించాడు. ఈ పోస్ట్ లో "ఉత్తమ కథలు ట్విస్ట్ లతో నిండి ఉంటాయి.. విక్కీ కౌశల్‌తో టాటా మోటార్స్ కొత్త శకానికి స్వాగతం" అంటూ రాసుకొచ్చింది.

# ఖమ్మంలో ఘనంగా మైనార్టీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### ముఖ్యఅతిథిగా హాజరైన మహమ్మద్ జావిద్

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం నగర ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు పిసిసి మెంబర్ మహమ్మద్ జావిద్ హాజరైనారు. ఖమ్మం నగర మైనార్టీల ఆధ్వర్యంలో సిటీ సెంట్రల్ ఫంక్షన్ హల్ లో ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ జావిద్ మక్కాయాత్రకు వెళ్తున్న సందర్భంలో వారికి ఘనంగా మైనార్టీలు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళదుర్గాప్రసాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొందయ్య మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మైనార్టీ నాయకుల చోటా బాబా నగర కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వరరావు లకావత్ సైదులు ఆవాజ్ గౌస్ అబ్బాస్ బేగ్ నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మైనార్టీ లు భారీగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు.





## ప్రముఖ కవి రచయిత బుక్కా సత్యనారాయణకు

# నంది పురస్కారం ప్రధానం



ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): ప్రముఖ సాహితీవేత్త వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుక్కా సత్యనారాయణకు సాహిత్యంలో నంది పురస్కారం లభించింది. వీరు రచించిన మట్టి మనుషుల మౌనం నివురు గప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం తదితర పుస్తకాలను రచించి పలు సామాజిక అంశాలపై తన కలం ద్వారా ప్రజలలో చైతన్యం రగిలించిన బుక్కా సత్యనారాయణకు ఈ నెల 23 న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు సామాజిక సేవా సంస్థ నంది పురస్కారం ప్రధానం చేశారు. 2009 నుంచి ప్రారంభమైన బుక్కా సాహితీ ప్రస్థానంలో 2017 లో హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో కవిత గానం చేసి అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా సాహితీ పురస్కారాన్ని నగదు పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలో నిర్వహించిన ఒకటి నుండి ఆరు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అన్నింటిలో తన సాహితీ ప్రతిభతో పురస్కారాలను సొంతం చేసుకున్నారు. ప్రముఖ తెలంగాణ మహాకవి సాహితీ దిగ్గజం డాక్టర్ సి.నారాయణరెడ్డి గజల్ మాస్టారు ముమ్మారు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ గుత్తికొండ సుబ్బారావు జి వి పూర్ణచంద్రరావు చేతుల మీదుగా పలుమార్లు సాహితీ పురస్కారాలను అందుకుని జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారు. హైదరాబాద్ విజయవాడ ఒంగోలు భీమవరం రాజమండ్రి వరంగల్ విశాఖపట్నం ఖమ్మం కరీంనగర్ నిజామాబాద్ తదితర ప్రాంతాలలో జరిగిన సాహితీ సభలలో తన కవితలతో అందరిని చైతన్యపరిచారు. కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఆరవ ప్రపంచ మహాసభలో సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారు. ఆ సభలో హైకోర్టు న్యాయవాది మరియు సుప్రీంకోర్టు మాజీ న్యాయవాది అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కొలకనూరు ఇనాక్ లక్ష్మీప్రసాద్ వారి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. వికాస వేదిక సాహితీ సంస్థ అధ్యక్షులుగా మునిసిపల్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సీనియర్ సిటిజన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా వివిధ సామాజిక అంశాలపై సేవలు చేయుట కరోనా సమయంలో వైద్య సేవలు మృతి చెందిన వారిని ఖననం చేయుట ఆపదలో ఉన్న వారిని రక్షించుట ఇలాంటి సామాజిక అంశాలపై సేవ చేస్తున్నారు. ప్రభుత్వం సాంస్కృతిక శాఖ వారు ఆధ్వర్యంలో చేపట్టిన సాహిత్య అంశాలపై కవిత శీర్షికలు చదివినందుకు ఖమ్మం జిల్లా కలెక్టర్లచే సన్మానాలు రసం ప్రశంసా పత్రాలు పొందారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో సూపర్డెంట్ గా పదవీ విరమణ చేసిన బుగ్గ సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర వహించారు.

టీఎన్జీవోస్ నాయకుడిగా ఉద్యోగులకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించి అందరికీ అందరి చేత ప్రశంసలు పొందారు. ఈ పురస్కారము అందుకోవటం పట్ల తోటి కవులు సాహితీ దిగ్గజాలు అయినా గౌరవనీయులు సాధనాల వెంకటస్వామి నాయుడు లెనిన్ శ్రీనివాస్ ఆంగోతు జయవాసు కొంపెల్లి రామయ్య ఆవుల వీరభద్రం ప్రకృతి ప్రేమికుడు సినీ గాయకుడు కవి రచయిత జయరాజు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల కార్యదర్శి జివి పూర్ణచంద్ర గుత్తికొండ సుబ్బారావు, అవినిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గాయకులు పాగి వెంకన్న గోవిందు పమ్మి రవి రెంటాల చిన్న హుస్సేన్ గాజుల భారతి గుర్రపు సత్యనారాయణ మందుల వీరభద్రం వేల శ్రీనివాస్ గరిడేపల్లి శోభనాద్రి ఎడవెల్లి శైలజ శ్రీనివాస్ తిరుమలగిరి సంధ్య యువ కవులు గుడిసే రాజశేఖర్ గుడిసె వంశీకృష్ణ భార్గవ్, జాషువా సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బువ్వా శ్రీనివాసరావు కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు పెద్దగంటి వెంకటయ్య రౌతు రవి మేడ శేషగిరి అక్షరాల తోవ నిర్వాహకులు విద్యావంతులు మేధావి వర్గం ఇతర సాహితీ సంస్థల వారు అభినందించారు.

# ఒప్పో నుంచి ఎఫ్29 స్మార్ట్‌ఫోన్లు

### ధర రూ. 23,999 నుంచి ప్రారంభం

స్మార్ట్‌ఫోన్ల తయారీ దిగ్గజం ఒప్పో తాజాగా ఎఫ్29 సిరీస్ ఫోన్లను ఆవిష్కరించింది. వీటిలో ఎఫ్29 ధర రూ. 23,999 నుంచి, ఎఫ్29 ప్రో మోడల్ రేటు రూ. 27,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇవి వరుసగా మార్చి 27, ఏప్రిల్ 1 నుంచి లభిస్తాయని సంస్థ తెలిపింది. 6.7 అంగుళాల స్క్రీన్, 50 ఎంపీ కెమెరా, 6,500 ఎంఏహెచ్ వరకు బ్యాటరీ, కలర్‌ఓఎస్ 15, హంటర్ యాంటెన్నా తదితర ఫీచర్లు వీటిలో ఉంటాయని పేర్కొంది. భారతీయ పరిస్థితులకు తగ్గట్లుగా దుమ్ము, నీరు, ఇతరత్రా ద్రవాల నుంచి అత్యధిక రక్షణ ఉండేలా రూపొందిచినట్లు ఒప్పో ఇండియా ప్రోడక్ట్ కమ్యూనికేషన్స్ హెడ్ సేవియో డిసౌజా వివరించారు. దేశీయంగా కార్యకలా పాల విస్తరణపై నిరంతరం పెట్టు బడులు పెడుతున్నట్లు చెప్పారు. భారత్‌లో స్మార్ట్‌ఫోన్ల ఉత్పత్తి కోసం నోయిడాలో 110 ఎకరాల్లో తయారీ ప్లాంటును నెలకొల్పినట్లు వివరించారు. తమ ఎఫ్27 ప్రోప్లస్ స్మార్ట్‌ఫోన్లకు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ తదితర మార్కెట్లలో భారీ స్పందన లభిస్తోందన్నారు. ఎఫ్29 స్మార్ట్‌ఫోన్ల మీద ఎస్‌బీఐ కార్డ్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మొదలైన వాటిపై 10% వరకు క్యాష్‌బ్యాక్, 10% వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ వంటి ఆఫర్లు ఉంటాయి.



## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి, ఈబిసి, ఈ.డబ్ల్యూ.ఎస్ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి, ఈబిసి, ఈడబ్ల్యూఎస్ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి, ఈబిసి, ఈ.డబ్ల్యూ.ఎస్ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత నిరుద్యోగ యువత https://tgobmm-snew.cgg.gov.in% వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ/ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్–30, ఐ డి ఓ సి కాంప్లెక్స్, వి వెంకటాయపాలెం కార్యాలయం నందు సంప్రదించాలని జి. జ్యోతి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

## జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ వీసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగించడం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడల లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

# శ్రవణ్ రావుకు సుప్రీంలో ఊరట

## అరెస్ట్ చేయొద్దంటూ ఉత్తర్వులు.. విచారణకు హాజరు కావాలని ఆదేశం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. అయితే పోలీసుల విచారణకు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. శ్రవణ్ రావు 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు రాగా, శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్‌కు సుప్రీం స్వల్ప ఊరట కల్పిస్తూ.. శ్రవణ్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌కు సుప్రీం ఆదేశించారు. కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు వచ్చేందుకు శ్రవణ్‌ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందుస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. అందుకు ధర్మాసనం నిరాకరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది. శ్రవణ్‌ను అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇక 48 గంటల్లోనూ శ్రవణ్ అమెరికా నుంచి భారత్‌కు చేరుకుంటారనే విషయాన్ని కూడా కోర్టుకు తెలియజేశారు. పోలీసులు ఏమైనా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారాని కోర్టు ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు.

# రాష్ట్రంలో స్కీములు లేవు..అన్నీ స్కాములే

## మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** అమరావతి నుంచి హంద్రినీవా దాకా అంతా అవినీతే తాండవిస్తోందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఏపీ ప్రభుత్వంపై సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్రంలో స్కీములు లేవని.. అన్నీ స్కాములు మాత్రమే ఉన్నాయని అన్నారు. కాంట్రాక్టు సంస్థలు రింగ్ అవుతున్నాయి, దీనివల్ల సమయం, ప్రజాధనం దుర్వినియోగం అవుతోందన్నారు. ప్రశ్నిస్తామని చెప్పిన వాళ్ళు ఎక్కడున్నారో తెలియడం లేదంటు మండిపడ్డారు. దేశంలోనే అత్యుత్తమ కాంట్రాక్టు విధానాన్ని జగన్ తీసుకొచ్చారు. జ్యూడిషియల్ ప్రివ్యూతో పాటు- రివర్స్ -టె-ండరింగ్ విధానాన్ని అమలు చేశారు. దీనిని పక్కనపెట్టి మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇస్తున్నారని వెల్లడించారు.అమరావతిని ప్రభుత్వం ప్రకటించక ముందే.. ఆ ప్రాంతంలో తనకు సంబంధించిన వారితో భూములు కొనుగోలు చేయించారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతులకు లబ్ధి కలగలేదు. రైతుల నుంచి ముందుగానే భూములను కొనుగోలు చేసిన వారు కుబేరులయ్యారు. 2014 ..19 వరకూ జరిగిన వ్యవస్థీకృత అవినీతి పక్రియను మళ్లీ ప్రారంభించారు. వైకుంఠపురం బ్యారేజీ పనుల అంచనాలను పెంచారు. కాంట్రాక్టర్లను అడ్డుపెట్టి ఖజానాను దోచుకునేందుకు సిద్ధమయ్యారు. -టె-ండర్ల పక్రియలో ప్రస్తుతం పారదర్శకతలేదు. వైసిపి ప్రభుత్వ హయాంలో రివర్స్. -టె-ండెరింగ్ ద్వారా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఆదా చేసాం. నీతి ఆయోగ్ కూడా జగన్ విధానాలను ప్రశంసించింది. అమరావతిలో ఒక కిలోమీటర్ రహదారికి 53 కోట్ల రూపాయలను ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని బట్టి ఎంత ధనం దుర్వినియోగం అవుతుందో అర్థం అవుతుంది. తనకు అనుకూలమైన వారికే కాంట్రాక్టులు అప్పగించారని కాకాని తెలిపారు.

# కడప మేయర్ అవినీతిపై విచారణ

## షోకాజ్ నోటీసులు జారీచేసిన ప్రభుత్వం

**కడప, (క్రైమ్ మిర్రర్):** పలు ఆరోపణల నేపథ్యంలో కడప మేయర్, వైసీపీ నేత సురేశ్ బాబుపై విజిలెన్స్ విచారణ పూర్తయింది. దీంతో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.మేయర్ పదవి నుంచి ఎందుకు తొలగించకూడదో 15 రోజుల్లో సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో మేయర్ సురేశ్ బాబుకు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ షోకాజ్ నోటీసులపై సమాధానం చెప్పాలంటూ మేయర్ సురేష్ బాబును టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ క్రమంలో సోమవారం విలేకర్ల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. నగరంలో మేయర్ సురేష్ బాబు తన ఇష్టా రీతిగా కాంట్రాక్ట్‌లు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా.. తన కుటుంబ సభ్యులకు సైతం కాంట్రాక్ట్‌లు కేటాయించినట్లు- విమర్శలు వెల్లువెత్తాయి. కార్పొరేషన్‌లో చోటు చేసుకున్న అవినీతిని స్థానిక ఎమ్మెల్యే ఎండగడుతూన్నారు. ఆ క్రమంలో మేయర్ సురేష్ బాబు వ్యవహరిస్తున్న తీరుతోపాటు- ఆయన అవినీతిని సైతం వెలుగులోకి తీసుకు వచ్చారు. . వీటిపై విజిలెన్స్ విచారణ జరపాలంటూ రాష్ట్రప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

# ఏపీ ఉద్యోగులకు శుభవార్త

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్టు ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం రూ. 6,200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధులు విడుదల అవుతున్నాయి. నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి మంగళవారం లేదా బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ఈ మేరకు ధృవీకరించారు.

# అమరావతిలో జార్జియా వర్సిటీ

## రాష్ట్రప్రభుత్వంతో కీలక ఒప్పందం




**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** అమెరికాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ జార్జియా నేషనల్ యూనివర్సిటీ అమరావతిలో కాలుమోపనుంది. ఇక్కడి విద్యార్థులకు అమెరికా తరహా ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం ఈ మేరకు జార్జియాతో ఒప్పంద చేసుకుంది. ఈ మేరకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఉండవల్లిలోని నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్‌యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ- స్థాపించడానికి జీఎన్‌యూ సుమారు రూ. 1,300 కోట్లు- పెట్టుబడి పెట్టనుంది. ఈ ఒప్పందంతో 500 మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో అమరావతిలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ ముందుకొచ్చింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. జీఎన్‌యూతో ఒప్పందం రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందన్నారు. విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య ప్రమాణాలను మెరుగుపర్చడం, గ్లోబల్ ఎక్స్‌పోజర్, పాఠ్యాంశాలను మెరుగుపర్చడం, అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం, పరిశోధన, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యమని లోకేశ్ వెల్లడించారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టెక్నాలజీ, బిజినెస్, హెల్త్ కేర్ రంగాల్లో విద్యార్థులకు జీఎన్‌యూ నైపుణ్యాలను అందిస్తుందన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు




**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఆందోళన చెందవద్దని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటు-దన్న ఆయన.. నష్టం జరిగిన ప్రాంతాల్లో అధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు.. గతంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.. వైఎస్ జగన్ రైతులను ఆదుకోవడం మర్చిపోయి.. విలాసాలు కోసం వేల కోట్లు- ఖర్చు చేశారన్నారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హెక్టార్‌కు ఇన్‌పుట్ సబ్సిడీని రూ. 25 వేల నుంచి రూ. 35 వేలకు అందించిన విషయం జగన్ రెడ్డికి కనిపించలేదా అని ప్రశ్నించారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుందన్నారు అచ్చెన్నాయుడు.. అరటి, మొక్కజొన్న, బొప్పాయి, వరి పంటలకు కొన్నిచోట్ల అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని వివరించారు.. గత అయిదేళ్లలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఒక్క ఏడాది కూడా ఆదుకోలేదన్నారు.. నాటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు అకాల వర్షాలతో నష్టపోయి రోడ్డున పడ్డా పరిహారం అందించకుండా జగన్ రెడ్డి విలాసాల కోసం వేలకోట్లు- వృథా చేశారని ఆరోపించారు.. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిహారం అందించి రైతులకు అండగా నిలబడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-oదని స్పష్టం చేశారు.. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అకాల వర్షాలతో జరిగిన పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారు. అరటి రైతులకు హెక్టారుకు రూ. 35,000 మేర ఇన్ పుట్ సబ్సిడీ అందచేస్తాం.. మొక్కలు తిరిగి వేసుకునేందుకు అదనంగా హెక్టారుకు రూ. 75 వేలు అందజేయడం జరుగుతుంది. మొత్తం రూ. 1,10,000 వరకు సాయం అందుతుందన్నారు.. ఇన్సూరెన్స్ ఉంటే వారికి అదనంగా చెల్లింపులు ఉంటాయని వెల్లడించారు.. అనంతపురం, సత్యసాయి, కడప, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే అధికారులు పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా త్వరలో ఎన్యూమరేషన్ పక్రియ మొదలవుతుంది. రైతులు ఎవరూ అధైర్యపడవద్దు, ఆందోళన చెందవద్దు అని ధైర్యం చెప్పారు మంత్రి అచ్చెన్నాయుడు..

# అవినీతిలో తేలియాడి నీతి వాక్యాలా

## మాజీమంత్రి విడుదల రజనిపై ప్రత్తిపాటి ఆగ్రహం



**పల్నాడు,(క్రైమ్ మిర్రర్):** అవినీతి మంత్రిగా ముద్ర వేయించుకున్న మాజీమంత్రివిడుదల రజనీ, ఈ రోజు నీతులు చెబితే ప్రజలు నమ్ముతారా అని తెలుగుదేశం చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. తప్పు చేయనప్పుడు ఉలికిపాటు ఎందుకని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కేసులు పెట్టిన వారిని తిరిగి డబ్బులిస్తామని ఎందుకు బతిమాలుకుంటున్నారని ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. చేసిన తప్పులు కడుక్కోవడానికి జీవితం సరిపోదు, సొంతపార్టీ వారే ఇంకా క్యూలో ఉన్నారని తెలిపారు. ఆమె నీతి వాక్యాలను నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని విడదల రజనీకి ప్రత్తిపాటి పుల్లారావు కౌంటర్ ఇచ్చారు. సోమవారం ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. అధికార గర్వంతో చేయాల్సిన అరాచకాలు, దుర్మార్గాలు చేసి, ఇప్పుడు సానుభూతి పొందే ప్రయత్నాలు చేస్తే ఎలా అని నిలదీశారు. నిజాయితీ పరుడైన ఎంపీపై మైకుల ముందు ప్రేలాపనలు పేలితే సరిపోతుందా అని ప్రశ్నించారు. అవినీతి చేయకుంటే రాయబారాలు ఎందుకు చేస్తున్నారని అన్నారు. తనవద్దకు మనుషులను పంపారని ఎంపీ చెప్పలేదా అని ప్రశ్నించారు. వారు చేసిన దోపిడీని సహించలేక సొంతపార్టీ నేతలు ఏపీ హైకోర్టును ఆశ్రయించింది నిజం కాదా అని నిలదీశారు. చిలకలూరిపేటకు అసభ్యపోస్టులు, విషప్రచార సంస్కృతి తీసుకొచ్చిన ఘనత వైసీపీదేనని విమర్శించారు. పిల్లికోటి వ్యవహారంలో చట్టబద్ధమైన చర్యలుం ఉంటాయని చంద్రబాబు ఎప్పుడో చెప్పారని అన్నారు. వైసీపీ నేతలు తప్పు చేసి రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని అంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. విడదల రజనీ చేసిన తప్పులు ఎక్కడికి పోతాయని నిలదీశారు. చట్టప్రకారం అందరూ శిక్షార్హులేనని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.




# ఉగాది సందర్భంగా పీ4 ప్రారంభం

## పేదలకు అండగా నిలవడమే లక్ష్యం

### పి4పై చంద్రబాబు సమీక్ష

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఉగాది సందర్భంగా అమరావతిలో పీ4 ప్రారంభం అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సాయం అందించే చేతులకు వేదిక పీ4 అని అన్నారు. సంపన్నులు - పేదలను ఒకేచోటకు చేర్చడమే దీని లక్ష్యమని తెలిపారు. ఎన్నారైలతో సహా స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకురావొచ్చని కోరారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్ పీ4 పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీ4 విధానానికి తుదిరూపు ఇచ్చారు. పేదలకు అండగా నిలిచేవారు మార్గదర్శకులని, లబ్ధి పొందేది బంగారు కుటుంబం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నదని తెలిపారు. 2029 కల్లా పేదరికాన్ని నిర్మూలించాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం స్పష్టం చేశారు. సంపన్నులు-పేదలను ఒకే చోటకు చేర్చడమే లక్ష్యంగా పీ-4 విధానాన్ని రూపొందించినట్లు చంద్రబాబు తెలిపారు. అ విధానంలో భాగస్వాములు కావడానికి ఎన్నారైలతో సహా ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చన్నారు. ఈ విధానం అమలు తీరుపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీ4 అమల్లో భాగంగా.. తొలుత గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిపొందే కుటుంబాల జాబితా రూపొందిస్తారు. ఉగాది పండుగ రోజు అమరావతిలో పీ-4 విధానాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పథకాలకూ ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు తెలిపారు.

నేను గైడ్ చేస్తా.. నేను గైడ్ చేస్తా అంటూ కళ్లముందు సూపర్ సక్సెస్ ఊరిస్తుంటే, ఎవరైనా వద్దంటారా? చూసీ చూడనట్టు ఊరుకుంటారా? నేర్చుకోవడానికి.. ఫాలో కావడానికి నేను రెడీ అంటూ ముందడుగేస్తారా? మిగిలిన వాళ్ల సంగతేమోగానీ... మురుగదాస్ మాత్రం ఈ విషయంలో ఒన్ స్టెప్ ఫార్వర్డ్ ఉన్నట్టే అనిపిస్తోంది. ఇంతకీ ఆయన ఏం చేశారు? అదీ సంగతి. రష్మికలో డ్యాన్సింగ్ టాలెంట్ ఇంత ఉందా? అని ఏ సినిమాకు ఆ సినిమా.. ఏ పాటకు ఆ పాట ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. సరిగ్గా దాన్నే అర్థం చేసుకున్నారు మురుగదాస్. ఇప్పుడు తాను చేస్తున్న సికందర్‌లోనూ ఆ విషయాన్నే హైలైట్ చేసేయాలని ఫిక్సయ్యారు. కెమెరా ముందు రష్మిక ఉంటే.. అటూ ఇటూ చూడటం ఎందుకనుకున్నారేమో.. ఆమె మీద సాంగ్స్ గట్టిగానే ప్లాన్ చేశారు. మామూలుగానే బాలీవుడ్‌లో పాటల చిత్రీకరణ గ్రాండ్‌గా ఉంటుంది. అందులోనూ ఇప్పుడు సికందర్ విషయంలో మరింత ప్రెస్టీజియస్‌గానే తీసుకున్నారనే విషయం ఇట్టే అర్థమైపోతోంది. ఈద్ కానుకగా సికందర్‌ని రిలీజ్ చేస్తున్నారు మురుగదాస్. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

## రష్మిక కోసమే స్పెషల్ సాంగ్





## టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

## బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసిన మెట్రో...

### ప్రభుత్వాన్ని నిలదీసిన అనన్య నాగళ్ల


బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విషయంలో సీరియస్ అయిన తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్న విషయం తెలిసిందే. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ (హైదరాబాద్ మెట్రో) బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకొచ్చింది. మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను.



## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న స్టార్ నటుడు శివరాజ్‌కుమార్


కన్నడ చక్రవర్తి, స్టార్ నటుడు శివరాజ్ కుమార్ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నాడు. తన సతీమణితో కలిసి నేడు ఉదయం పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న శివరాజ్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇక శివరాజ్ కుమార్‌ని చూసిన అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇటీవల క్యాన్సర్ నుంచి కోలుకున్న శివన్న మళ్లీ సినిమా షూటింగ్‌లలో పాల్గొంటున్నాడు. ప్రస్తుతం ఆయన రామ్ చరణ్ నటిస్తున్న 'ఆర్‌సీ 16' ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తుండగా.. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. జాన్వీ కపూర్ ఇందులో కథనాయికగా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.







# నిహారిక పాదాలకు ఏమైంది..?

### నిహారిక పోస్ట్ చూసిన నెటిజన్ల ప్రశ్నలు





దాదాపు డజను మంది హీరోలున్న మెగా కాంపౌండ్ నుంచి సోలో హీరోయిన్‌గా వచ్చిన అందాల ముద్దుగుమ్మ నిహారిక. యాంకర్‌గా పరిచయమై ఆ తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులని పలకరించింది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్‌గా మారిన నిహారిక ఆ తర్వాత పలు సినిమాలు చేయగా, ఏ ఒక్క సినిమా కూడా మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో నిహారిక హీరోయిన్ గా కాకుండా నిర్మాణ రంగం వైపు వేసి సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా నిలిచారు. మంచి కంటెంట్‌తో , తక్కువ బడ్జెట్‌తో సినిమాలు చేస్తూ హిట్లు కొడుతూ విమర్శల ప్రశంసలు దక్కించుకుంటుంది. నిహారిక ముద్దపప్పు అవకాయ్, నాన్న కూచి, మ్యాడ్ హౌస్ , ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, హాలో వరల్డ్, బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌లు నిర్మించి మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది కమిటీ కుర్రోళ్లు అనే సినిమాను నిర్మించారు. రూ. 10 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 25 కోట్లు రాబట్టి తొలి ప్రయత్నంలోనే నిహారిక నిర్మాతగా మంచి సక్సెస్ దక్కేలా చేసింది. ఇక ప్రస్తుతం వాట్ ది ఫిష్ అనే సినిమాను నిర్మిస్తున్నారు నిహారిక కొణిదెల. ఇక ఈ అమ్మడు నిర్మాతగా రాణిస్తూనే హీరోయిన్‌గాను మంచి హిట్ కోసం ప్రయత్నిస్తుంది. మలయాళ మూవీ మద్రాస్ కారన్‌లో నిహారిక హీరోయిన్‌గా నటించగా, ఈ చిత్రానికి వాలి మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్న నిహారిక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకి సంబంధించిన విషయాలని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో రిజల్ట్ ఆఫ్ గ్రేస్ క్లాస్..థ్యాంక్యూ అంటూ శరన్ జిత్ కౌర్‌ని ట్యాగ్ చేసింది. అలానే తన కాళ్లపై మచ్చలతో ఉన్న పిక్ కూడా షేర్ చేసింది. అంటే నాట్యం నేర్చుకునే క్రమంలో నిహారిక గజ్జలు కట్టుకోవడం వలన తన పాదాలు ఇలా అయినట్టు నిహారిక తన పోస్ట్ ద్వారా వెల్లడించినట్టు అర్థమవుతుంది. ఈ పిక్ చూసిన నెటిజన్స్ జాగ్రత్త, టేక్ కేర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.